# వేటూరిజం

## డాక్టర్ జయంతి చక్రవర్తి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత & సంస్కృతి సమితి ప్రచురణ

2019

**VETURISM**

Dr. Jayanti Chakarvarthi

Cell : 9390 526272

*Copy Rights Reserved with Author*

First Edition : 2019

Copies : 500

**Price : Rs. 160**

Published by :

**Andhra Pradesh State Creativity and**

**Culture Commission**

2nd Floor, Ghantasala Venkateswara Rao Govt Music

College, Durgapuram, VIJAYAWADA-520 003

Printed at : Kalimisri Graphics

Cell: 81255 51051

# విషయసూచిక

**విషయం** **పుట**

1. వేటూరి సుందరరామమూర్తి జీవిత పరిచయం .................................. **09**

**ఎ.పూర్వరంగం**

1. జన్మభూమి ప్రాశస్త్యం
2. జననం – విద్యాభ్యాసం
3. పత్రికారంగం

**బి. సినీరంగం**

1. సినీరంగ ప్రవేశం
2. క్రమపరిణామం
3. అభిమాన రచయితలు
4. పూర్వరచయితల ప్రభావం
5. స్ఫూర్తినిచ్చిన సంగీత దర్శకులు
6. వేటూరిగారి సంగీత పరిజ్ఞానం
7. ఆకరాలు – పరికరాలు
8. పాటల రచనలో తీసుకొచ్చిన మార్పు

**2. వేటూరిజం (శైలి) ............................................................ 47**

1. ప్రతిభా – వ్యుత్పత్తి – అభ్యాసాలు
2. వేటూరిశైలిలోని ముఖ్య లక్షణాలు
3. వేటూరిపాట లక్షణం
4. పాట రచనలో వేటూరి వేగం

**3. వేటూరి గారి వ్యక్తిత్వం – ప్రభావం .................................. 80**

1. వ్యక్తిత్వం
2. వేటూరివారి స్థానం
3. నేటి రచయితలపై వేటూరి ప్రభావం
4. వేటూరి పొందిన అవార్డులు
5. సినిమాపాటపై పరిశోధన అవసరమా!

**4. శ్రీ వేటూరి సుందరరామమూర్తిగారితో ముఖాముఖి ................................ 94**

**5. శ్రీ వేటూరి గురించి వివిధ సినీరంగ ప్రముఖుల అభిప్రాయాలు .................... 136**

**6. శ్రీ వేటూరి సుందరరామమూర్తి పాటలు రాసిన చిత్రాల వివరాలు ............... 147**

**7. వేటూరి గారి చిత్రమాలిక ...................................................... 157**

**8. వేటూరి గారి అవార్డు గీతాలు .................................................. 170**

# 1. వేటూరి సుందరరామమూర్తి జీవిత పరిచయం

## ఎ. జన్మభూమి ప్రాశస్త్యం

దేశంలో ఎన్నో పట్టణాలుంటాయి, గ్రామాలుంటాయి. కానీ, సంగీత, సాహిత్య, వైద్యశాస్త్ర, నాటక, రాజకీయరంగాలలోను ప్రసిద్ధులైన మహానుభావులెందరికో జన్మనిచ్చిన గ్రామంగా ప్రసిద్ధి పొందినవి చాలా కొద్దిగా కనిపిస్తాయి. అలాంటివాటిలో కృష్ణాజిల్లా, దివితాలూకాలోని పవిత్ర కృష్ణా తీర గ్రామమైన పెదకళ్ళేపల్లి ఒకటి. అది పౌరాణికంగా, చారిత్రకంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా ఎంతో ప్రసిద్ధిపొందింది. దక్షిణకాశిగా ప్రశస్తిపొందిన ఈ పెదకళ్లేపల్లి గ్రామం పొడవునా కృష్ణానది ఉత్తరవాహినిగా ప్రవహించి, ఆ తరువాత పూర్వాభిముఖంగా పయనించి, హంసలదీవి దగ్గర సాగరసంగమం చేస్తోంది. "యత్రనాగేశ్వరోదేవః కృష్ణాచోత్తర వాహినీ – తత్రస్నాత్వాచ పీత్వాచ బ్రహ్మహత్యావపోహతి" అని స్కాందపురాణంలోని సహ్యాద్రి ఖండంలోని శ్లోకం ఇక్కడి కృష్ణాజలస్నానంతో, బ్రహ్మహత్యాపాపం కూడా పోతుందని చెపుతోంది. ఈ గ్రామంలో అద్వైత, ద్వైత, విశిష్టాద్వైత మత ప్రతీకలుగా శ్రీదుర్గానాగేశ్వర, శ్రీప్రసన్నాంజనేయ, శ్రీమదన గోపాలస్వామివార్ల ఆలయాలు ఒకే వీథిలో ఉండటం ముఖ్య విశేషం. చారిత్రకంగా క్రీ.శ. 1140, 1154, 1288, 1291, 1315 సంవత్సరాలకు చెందిన వివిధ శాసనాలు ఈ గ్రామానికున్న చారిత్రక ప్రాధాన్యాన్ని తెలుపుతున్నాయి. క్రీ.శ. 1292లో ప్రతాపరుద్రుని కాలంలో శైవపీఠాధ్యక్షుడైన సోమశివాచార్యుడు ఇక్కడ దుర్గా నాగేశ్వరస్వామి దేవాలయాన్ని కట్టించాడని శాసనం స్పష్టం చేస్తోంది.

ఇక సాంస్కృతికపరంగా చెప్పాలంటే ఎందరో మహానుభావులు ఈ కళలపురిలో ఉదయించి తమతమ ప్రతిభాపాటవాలతో పట్టాభిషిక్తులయ్యారు. "సంగీత మపి సాహిత్యం చ సరస్వత్యాః స్తనద్వయం – ఏకమాపాతమధురం అన్యదాలోచనామృతం" అన్న అర్యోక్తిని అక్షరసత్యం చేసి, ఆ స్తనద్వయస్తన్యాన్ని గ్రోలి సంగీత, సాహిత్య సామ్రాజ్యాలను ఏలడమే గాక, విస్తరింపజేసిన సుసర్ల, వేటూరి కుటుంబాలకు

## 2.ఎ. విద్యార్థి దశలో ప్రభావితం చేసిన కవులు

సుందరరామమూర్తిగారి ప్రతిభాపాండిత్యాలకు కారణం వారి విద్యాభ్యాసకాలంలో ఎంతోమంది మహానుభావుల, పండితుల, కవుల సాహితీ ప్రభావమేనని చెప్పాలి. వీరిలో కొందరి ప్రత్యక్ష సాహచర్యం, మరికొందరి సాహితీ సాహచర్యం వీరి పాండిత్య ప్రతిభకు తోడ్పడ్డాయి. కవిత్రయం, పోతన, అల్లసాని పెద్దన, శ్రీకృష్ణదేవరాయలు, సంస్కృతంలో కాళిదాసు, పదకవుల్లో అన్నమయ్య, క్షేత్రయ్య, త్యాగరాజుల రచనలు వారిని బాగా ప్రభావితం చేశాయి. తరువాతికాలంలో సుందర రామమూర్తిగారు రాసిన ఎన్నో సినిమా పాటల్లో వారికి ఈ కవులపై ఉన్న అభిమానం ద్యోతకమౌతూవుంటుంది.

సంప్రదాయ కవుల విషయానికి వస్తే వేటూరిని అమితంగా ప్రభావితం చేసిన వ్యక్తి కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ. అలాగే భావకవిత్వంలో కృష్ణశాస్త్రి, కరుణశ్రీ, నాయని, కొడాలి, నండూరి వారి సాహిత్యాల్ని, అభ్యుదయకవుల్లో శ్రీశ్రీ, చలం సాహిత్యాల్ని కూడా ఆయన అమితంగా అభిమానిస్తారు. ఆంగ్లకవుల విషయానికి వస్తే జాన్‌కీట్స్, వర్డ్స్‌వర్త్, హెచ్.డబ్ల్యు లాంగ్‌ఫెలో, షేక్స్పియర్, టి.యస్ ఇలియట్ వీరి అభిమాన రచయితలు. వీరి రచనల్ని కేవలం అభిమానించటమే కాదు, ఆయా కవుల రచనల్ని వారి కవితా తత్త్వాల్ని మదిలో ప్రోదిచేసికొన్నారు. తరువాతికాలంలో ఆయన రాసిన చాలా పాటల్లో పై చెప్పిన కవులందరి ప్రభావం ఉన్నట్టు స్పష్టంగా మనకి కనిపిస్తుంది[5].

## 3. పత్రికారంగం

సుందరరామమూర్తిగారిని బి.ఎ పూర్తికాగానే వారి కుటుంబ మిత్రులు, ఆప్తులైన ముక్త్యాల రాజా (వాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్) గారు 1955లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఎప్రంటీస్‌గా చేర్పించారు. తరువాత 1956 ఆంధ్రప్రభ దినపత్రికలో నార్ల వెంకటేశ్వరరావు గారి దగ్గర రిపోర్టర్‌గా పని చేశారు. నార్ల వారి నుంచి పత్రికారంగ రచనల్లో ఎన్నో మెలకువలు తెల్సుకున్నారాయన. తన పనితనం చూపించి పాత్రికేయుడిగా ఆయన్ని మెప్పించటంతో, ఎప్రంటీస్ పూర్తికాకుండా, పదిహేను రోజులలోనే సబ్ ఎడిటర్‌గా నియమించబడ్డారు. పత్రికారంగంలో ఉపసంపాదకుడిగా, ఎందరో రాజకీయ ప్రముఖుల ఉపన్యాసాలను రిపోర్టు చేశారు.

1. చిలిపి చిన్నరి చిలికి పిట్టల
పలుకు జిలిబిలి పాటలో
అడవిగాలులు సుడిసి వచ్చే
వడులలో సవ్వడులలో
వినిపించు వీనుల విందుగా – రా
బినుల పాట పసందుగా
చోరుడైనా వీరుడూ నగ
ధీరుడూ సముదారుడూ
అయిన రాబిన్ అమరగాథలు (10–2–1960)

2. చిత్తమున కొక కొత్త ఊహ;వి
యత్తలమ్మున కొత్త వెలుగు
తుషారపు పరదాలు తొలగీ
హుషారపు సరదాలు చెలగీ
చురుకుటెండలు సోకినట్లే
కరకు వేసగి కదలి వచ్చును
తలిరుటాకుల మిలమిలలతో
అలరు నవ్వుల కలకలలతో
అడవులే మాడువులుగా సం
దడులతో నిండిపోయేను.(24–2–1960)

3. లేటి కడుపుల గిట్టకుదుపుల
దుసికిలిన కెంధూళులూ
పగర గుండెల తొగరు నెత్తుటి
పొగరుదిను విల్లంబులూ
విల్లువిడి ఉల్లములు నాటే
భల్లముల మదగీతులూ
గనులు త్రవ్విన మణులు – షెర్వుడ్

### సి. పూర్వకావ్యాధ్యయనం

రాయటం నేర్చుకునేవాళ్ళకి సాహిత్యచరిత్ర గురించిన పరిజ్ఞానం వుండితీరాలి. ఒక మనిషి వృత్తి ఏదైనా కానీండి, అతనికి దాని అభివృద్ధి చరిత్ర తెలిసివుండాలి అని అంటాడు గోర్కి[7]. మన కవులు శాస్త్రాధ్యయనంతోపాటు, పూర్వకావ్యాధ్యయనం కూడా కవికి వుండాలని అంటారు. పూర్వకవుల్ని భాషాసిద్ధి కోసం స్తుతించటంలో ఉద్దేశం ఇదే[8]. పూర్వభాషా సాహిత్యాలతో పరిచయం వుంటే, తాము రాసే కావ్యాన్ని దోషరహితంగా రాయవచ్చని వారి అభిప్రాయం.

ఇలా పైన చెప్పినవిధంగా కవి అనేవాడికి వుండాల్సిన ప్రాథమిక లక్షణాలైన సర్వజ్ఞత, బహుభాషా పరిజ్ఞానం, పూర్వకావ్యాధ్యయనం అనేవి వేటూరిగారికీ వున్నాయి. వివిధరకాల సన్నివేశాలకు అనుగుణంగా ఔచిత్యాన్ని పాటిస్తూ రాసిన పాటలు, ఆయనలోని సర్వజ్ఞత్వాన్ని గురించి తెలియచేస్తే, హిందీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషాపదాలు పొందుపరుస్తూ రాసిన పాటలు ఆయనలోని బహుభాషా పాండిత్యాన్ని గురించి తెలియజేస్తాయి. అలాగే ఆయన రాసిన కొన్ని సంగీత, సాహిత్య ప్రధానమైన గీతాలు చూస్తే, అవి పూర్వకవుల, వాగ్గేయకారుల ప్రభావంతో రాయబడినట్టు స్పష్టంగా కనిపిస్తాయి. అయితే ఈ లక్షణాలుంటే సరిపోతుందా? కేవలం వీటివల్లనే కవి యుగకర్త అవుతాడా? అని ప్రశ్నిస్తే, ఇవేకాదు మరికొన్ని హేతువులు అనేవి కవి స్థానాన్ని నిర్ణయించటంలో ముఖ్యంగా తోడ్పడతాయని ప్రాచీన అలంకారికులు అంటారు. అవి ముఖ్యంగా మూడు రకాలు. 1. ప్రతిభ, 2. వ్యుత్పత్తి, 3. అభ్యాసం అని. ఈ మూడు లక్షణాలు ఏవిధంగా వుంటాయి? అవి వేటూరిగారి పాటల్లో ఏవిధంగా ప్రతిబింబిస్తున్నాయి? అన్న విషయాన్ని ఇక్కడ పరిశీలిద్దాం.

### 1. ప్రతిభ

కవికి కావ్యాన్ని రాసే సామర్థ్యం ప్రతిభవల్లే కలుగుతుందని భారతీయ ఆలంకారికుల మతం. కావ్యమీమాంసలో రాజశేఖరుడు ప్రతిభ మూడురకాలుగా వుంటుందని చెప్తాడు. 1.జన్మాంతర సంస్కారంచే లభించే సహజప్రతిభ 2.శాస్త్రాభ్యాసాది సంస్కారం వల్ల కలిగిన ఆహార్యప్రతిభ 3. మంత్రతంత్రాదులవల్ల కలిగే ఔపదేశిక ప్రతిభ అని. ఈ మూడింటిలో సహజ ప్రతిభే ఉత్తమమైందని రాజశేఖరుడు అభిప్రాయపడతాడు[10]. అలాగే ధ్వన్యాలోకకర్త అయిన

## వేటూరిజం(శైలి) - పాదసూచికలు

1. UNIVERSAL DICTIONARY P. 590

1.ఎ సినిమాల్లో కూడా అందరినీ అలరించే శాఖ ఒకటుంది. అది వేటూరిజం అంతేకాదు. ఈయనది టూవే టూరిజం కూడా. వేటూరిగారు నాకు పరిచయం అయినాక నాకు అర్థం అయ్యింది. ఆయనముందు నేను ఎంత చిన్నవాణ్ణో. ఆయన పాటల్లో పాండిత్యం, నియమం, తాదాత్మ్యం కనిపిస్తాయి - జంధ్యాల. వేటూరి కవితా (సావనీర్) : పేజి 34

2. ఓలిన కడిచన నరువది
నాలుగు విద్యలను నేర్పు నైసర్గికమై
వాలిన సుకవులకుంగాక
కాలతరమె కృతులు చెప్ప నెవ్వరికైనన్ (కుమారసంభవం 1-42)

3. ఎప్పటికేయది ప్రస్తుత
మప్పటికా విద్య మర్మమచ్చుపడంగా
జెప్పక సర్వజ్ఞత్వము
చొప్పడునె కావ్యమంత సులభమె ధాత్రిన్ (సింహాసన ద్వాత్రింశిక 1-22)

4. వేమభూపాలుడు ఎర్రనను "సకలభాషా కవిత్వ విశారదుడవు" అని అన్నాడు. (హరివంశం 6వ. 10)

5. శ్రీనాథుడు "సంస్కృత శౌరసేనీ ముఖ్య భాషాపరిజ్ఞాన పాటవంబు" గలవాడని గంగనామాత్యుడు చెప్తాడు. (నాచికేతోపాఖ్యానం 6వ. 17)

6. 'అష్టభాషా విశారదుడను' అని కొరవి గోపరాజు అంటాడు (సింహాసన ద్వాత్రింశిక 6వ-58)

7. గోర్కీ సాహిత్యవ్యాసాలు, పు. 136

8. "హరిహర గర్భులను నాదికవీంద్రుల, నూత్నకవీశ్వరులను భక్తి గొల్చి
తనవారి కృపం గవితావిలాస విస్తర
మహనీయుడైన నను" తిక్కన (నిర్వచనోత్తరరామాయణం 6వ 2)
(పై విషయాలు తెలియజేయటంలో రాచపాలెం రమచంద్రారెడ్డిగారి "ప్రాచీనాంధ్ర కవుల సాహిత్యాభిప్రాయాలు అభిరుచులు" అన్న పుస్తకం ఉపకరించింది)

# 3. వేటూరి గారి వ్యక్తిత్వం - ప్రభావం

## 1. వ్యక్తిత్వం

ఒక కవి, గొప్పకవి అని కీర్తింపబడటానికి, అతనికున్న ప్రతిభాపాండిత్యాలతో పాటు అతని వ్యక్తిత్వం కూడా ప్రధానపాత్ర వహిస్తుంది. అందుకే "విద్యాదదాతి వినయం – వినయాత్ యాతి పాత్రతాం – పాత్రత్వాత్ ధనమాప్నోతి – ధనాత్ ధర్మం తతః సుఖమ్", అని పెద్దలు అన్నట్టు, విద్యవల్ల వినయం, వినయం వల్ల పాత్రత, తగిన నడవడిక వల్ల ధనము, ఆ తరువాత ధర్మము అనే గుణాలు వరుసగా ఏర్పడతాయని దీని భావం. వేటూరిగారిలో ఈ లక్షణాలన్నీ సంపూర్ణంగా మనకి కనిపిస్తాయి. విద్య మనిషిని సంస్కరింపచేస్తుంది. ఈ సంస్కారం అనేది తన తల్లిదండ్రుల, విద్యగరపిన అధ్యాపకుల, గురువుల ద్వారా లభిస్తుంది. విఖ్యాత పండిత వంశం కావటం వల్ల, వేటూరి ప్రభాకరశాస్త్రి వంటి పండిత యోగుల పర్యవేక్షణ వల్ల, చల్లపల్లి రాజా వారి లాంటి పెద్దల అనుగ్రహంవల్ల, ఆచార్య తిరుమల రామచంద్ర, నండూరి రామమోహనరావు, ముళ్ళపూడి వెంకటరమణ, బాపువంటి సజ్జన మిత్రుల సాహచర్యంవల్ల, వేటూరిగారిలో వినయం, సహృదయత అనే గుణాలు సంపూర్ణంగా పెంపొందాయి. సినిమా పరిశ్రమలో ప్రవేశించి అఖండ కీర్తి ప్రతిష్ఠలు అర్జించినప్పటికీ, ఈ గుణాలు రెండూ ఆయన్ని వీడిపోలేదు.

వేటూరిగారి వ్యక్తిత్వం గురించి వివిధ సినీరంగ ప్రముఖులు ముఖాముఖి ద్వారా నాతో వెలిబుచ్చిన అభిప్రాయాల్ని యథాతథంగా తెలియచేస్తాను. ఎందుకంటే ఒక పరిశోధక విద్యార్థిగా నాకంటే ఆయన గుణగణాల్ని, వ్యక్తిత్వాన్ని, ప్రత్యక్షంగా దర్శించిన వ్యక్తుల అభిప్రాయాలు మరింత స్పష్టంగా మనకి తెలియచేస్తాయి గనుక.

**ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం**

ఒక సంఘటన చెప్పాలి ఉషాకిరణ్‌వారి 'ప్రతిమ' అనే చిత్రానికి నేను సంగీత దర్శకుణ్ణి, అన్ని పాటలూ వేటూరి గారితో రాయించి ఆ తరువాత ట్యూన్ చేశాను. ఆ చిత్రం రిలీజ్ కాలేదు. ఆ ట్యూన్స్ విని ఆయన చలించిపోయాడు.

ఇంత మంచి ట్యూన్స్ బైటకి రాకపోవటానికి బాధపడుతూ, ఆ కేసెట్ భుజాన వేసుకొని ఎంత బాగా చేశాడు బాలు అని అందరికీ చెప్పిన సందర్భాలున్నాయి. అలా చాలా, ప్రతి పాటకూ ఆయన చలిస్తాడు ఇలా ఎన్నో పాటలకి ఆయన స్పందించిన తీరు నేను మర్చిపోలేనిది[1].

# 4. శ్రీ వేటూరి సుందరరామమూర్తిగారితో ముఖాముఖి

**1. నమస్కారం వేటూరిగారు మీ జన్మదినం పుట్టిన ఊరు తల్లిదండ్రులు వారి వివరాలు?**

**జ.** నేను పుట్టిన ఊరు కృష్ణాజిల్లా దివితాలూకాలోని పెదకళ్ళేపల్లి గ్రామం. మాఘ శుద్ధ షష్ఠి రేవతీనక్షత్రం యువనామ సంవత్సరం 29-1-1936నా జన్మదినం.

**2. మీ తల్లిదండ్రులు వారి వృత్తి వివరాలు?**

**జ.** మా తండ్రిగారు నేత్రవైద్యులండీ ఆకాలంలో ఎల్.ఎమ్.పి. అనే కోర్సు ఉండేది. ఆ కోర్సు పాసై ఐస్పెషలిస్ట్‌గా ఉండేవారాయన. మా అమ్మగారు సంస్కృత ఆంధ్రాల్లో తలస్పర్శగా మంచి ప్రవేశం, సంగీతంలో అభినివేశం ఉన్నటువంటివారు. మా తండ్రిగారి పేరు వేటూరి చంద్రశేఖరశాస్త్రిగారు తల్లిగారు కమలాంబగారు. వారి ప్రథమ సంతానం నేను, నాకు ఒక తమ్ముడున్నాడు. పేరు డా॥ సదానందమూర్తి.

**3. మీరు చిన్నతనంలో చదువుకున్న పాఠశాల అప్పటి మీ గురువులు?**

**జ.** నాకు ప్రత్యేకంగా గురువులంటూ లేరు. స్కూల్లో కాలేజీలో టీచర్సు లెక్చరర్స్ తప్ప. ప్రత్యేకంగా గురువు అని ఈ జన్మకి చెప్పుకోవల్సింది మా తండ్రిగారే, సంస్కృతాంధ్రాల్లో అభినివేశంగానీ, ఆధ్యాత్మిక విషయాలపై నాకు ఆసక్తి కలగటానికి గానీ, ప్రధాన కారకులు మా తండ్రిగారు. ఆయన జన్మించిన వాతావరణం ఆ వంశ ప్రశస్తిని బట్టి ఆయన సహజంగానే పండితుడు. ఆయన అన్నగారు అంటే మా పెదనాన్నగారు వేటూరి ప్రభాకరశాస్త్రిగారు. వీరిని గురించి తెలియనివారు లేరు. మా తాతగారు వేటూరి సుందరశాస్త్రిగారు సంగీత సాహిత్యాలలో గడితేరిన పండితులుగా ప్రసిద్ధిపొందారు. వారు కదళీమహత్యం' అని ఒక కావ్యం రాశారు. అంటే మా జన్మస్థలం పెదకళ్ళేపల్లికి కదళీపురం అని కూడా ఒక పేరుంది.' దక్షిణకాశి అని కూడా అంటారు. కృష్ణ ఉత్తరవాహిని అక్కడ.

**4. మీ గ్రామ ప్రాశస్త్యం గురించి చెప్తారా?**

**జ.** నా జన్మస్థలం కదళీపురం అంటే పెదకళ్ళేపల్లి. దానికి ఇలా చరిత్ర ఉంది. త్యాగరాజస్వామి శిష్య పరంపర ఆంధ్రదేశంలో కాలూనటానికి, ఆయన ప్రథమ శిష్యుడు ఆకుమళ్ళ వెంకటసుబ్బయ్యగారు ప్రముఖ కారకులు. శ్రీ త్యాగరాజు స్వామి ప్రథమ శిష్యులు ముగ్గురు. బాలాజీపేట వెంకటరమణ దీక్షితులు, ముత్యాలపేట

# 5. శ్రీ వేటూరి సుందరరామమూర్తి గురించి ప్రముఖుల అభిప్రాయాలు (సంక్షిప్తంగా)

## పాటల రచయితలు

**సిరివెన్నెల సీతారామశాస్త్రి**

చిన్నప్పటినుంచీ పాటలమీద నాకు ఎంతో మక్కువ వుండేది. అప్పట్లో కృష్ణశాస్త్రిగారి పాటలు సి.నారాయణరెడ్డిగారి పాటలను ఇష్టపడేవాణ్ణి. అటు తరువాత వేటూరిగారి పాటలను బాగా వినేవాణ్ణి. ఇప్పటికీ వేటూరిగారంటే నాకెంతో భక్తి. ఆయనకి పిచ్చి అభిమానిని నేను, అప్పటినుంచి ఇప్పటిదాకా ఏకధాటిగా పాటలు రాస్తూ, వేటూరిగారు చేసినన్ని ప్రయోగాలు, భారతదేశంలో ఏ గీత రచయితా చేసి ఉండడని నా నమ్మకం. తెలుగుసినిమా పరిశ్రమకి వేటూరిగారు రావటం అన్నది ఒక చారిత్రాత్మక పరిణామం అని నా అభిప్రాయం.

**వెన్నెలకంటి**

ఆత్రేయగారి పాటలు, వేటూరిగారి పాటలు, నామీద చాలా ప్రభావం చూపించాయి. ఆత్రేయగారి భావం, వేటూరిగారి పదాల పోహళింపు నేను అభిమానిస్తాను. వాళ్ళిద్దరూ నాకు రెండు కళ్ళులాంటి వాళ్ళు. ఆయన ఎవరి ప్రభావం లేకుండా తనదైన ఒక ప్రత్యేకశైలిని సృష్టించి యుగకర్త అయ్యారు. పాటకి ఎంత భాష వాడాలి, ఎంత భావం వుండాలి అన్న తూకం తెల్సిన వ్యక్తి వేటూరి.

**జొన్నవిత్తుల**

ఆకాశం ఎత్తున వాయుగుండాలలో పడి, తనలో తాను వానా వానా వల్లప్పా ఆడుకుంటూ తనచుట్టూ తాను పారవశ్యంతో తిరుగుతూ, చలనచిత్ర గేయ కవిత్వాన్ని తనతోపాటు తిప్పిస్తూ, సాగుతున్న రసభావ పదచిత్ర ముద్రా సముద్ర ప్రసన్న గంభీరమూర్తి శ్రీ వేటూరి సుందరరామమూర్తి. శ్రీనాథుడి ధార, జయదేవుడి మృదుపదగుంభన, రామరాజభూషణుడి శైలి కలగలిసి, తనదైన రసమయ చమత్కార భావప్రకటన కలిగినవారు శ్రీ వేటూరి.

**భువనచంద్ర**

ఈనాటి రచయితల్లో, భవిష్యత్తులో రాబోయే ఏ రచయితైనా, వేటూరిగారి ప్రభావం లేకుండా రారు, రాలేరు. నిర్ద్వంద్వంగా, భారతీయ భాషలన్నీ తెల్సినవాడిగా, ఆ సాహిత్యాలలో పరిచయం ఉన్నవాడిగా చెప్తున్నా వేటూరి గారితో కంపేర్ చెయ్యగల

## 8. వేటూరిగారి అవార్డు గీతాలు

# పంతులమ్మ

| సంగీతం | ఉత్తమ గేయ రచయిత నంది పురస్కారం | గానం |
|---|---|---|
| **రాజన్-నాగేంద్ర** | **1977** | **బాలు, సుశీల** |

ప. ఆ. మానసవీణ మధుగీతం మన సంసారం సంగీతం
సంసారం సంగీతం సాగరమథనం అమృతకలశం
సంగమ సరిగమ స్వరపారిజాతం ॥మానసవీణ॥

చ. ఆ. ఏ రాగమొ ఏమో మన అనురాగం
వలపు వసంతాన హృదయపరాగం
ఎదలోయలలో నిదురించిన నా–కోరికపాడే కోయిలగీతం

అ. శతవసంతాల దశదిశాంతాల–సుమసుగంధాల భ్రమరనాదాల
కుసుమించు నీ అందమే – విరిసింది అరవిందమై
కురిసింది మకరందమే...... ॥మానసవీణ॥

చ. అ. జాబిలికన్నా నా చెలి మిన్న–పులకింతలకే పూచిన పొన్న
కానుకలేమి నేనివ్వగలను–కన్నుల కాటుక నేనవ్వగలను

ఆ. పాలకడలిలా వెన్నెలపొంగింది–పూలపడవలా నాతనువూగింది
ఏ మల్లెల తీరాన నినుచేరగలను
మనసున మమతై కడతేరగలను... ॥మానసవీణ॥

చ. అ. కురిసేదాకా అనుకోలేదు – శ్రావణమేఘమని
ఆ. తడిసేదాకా అనుకోలేదు – తీరని దాహమని
ఇ. కలిసేదాకా అనుకోలేదు – తీయని స్నేహమని
పెదవి నేనుగా పదవి నీవుగా – ఎదలు పాడనీ ॥మానసవీణ॥

# చంటి

| సంగీతం | ఉత్తమ గేయ రచయిత నంది పురస్కారం | గానం |
|---|---|---|
| **ఇళయరాజా** | **1991** | **బాలు** |

ప : పావురానికి పంజరానికి పెళ్ళిచేసే పాడులోకం
కాళరాత్రికి చందమామకి ముళ్ళుపెట్టె మూఢలోకం
కొడిగట్టిన దీపాలే గుడి హారతులయ్యేనా.. ఓ.. ॥పావురానికి॥

చ : తానిచ్చు పాలల్లో ప్రేమంత కలిపి సాకింది నా కన్నతల్లి
లాలించు పాటలో నీతంత తెలిపి పెంచింది నాలోన మంచి
కపటాలు మోసాలు నాలోన లేవు – కలనైన అపకారికాను
చేసిన పాపములా ఇవి ఆ విధి శాపములా
మారని జాతకమా ఇది దేవుడి శాసనమా –
ఇది తీరేదే కాదా...

ప : పావురానికి పంజరానికి పెళ్ళిచేసే పాడులోకం
కాళరాత్రికి చందమామకి ముళ్ళుపెట్టె మూఢలోకం
కొడిగట్టిన దీపాలే గుడి హారతులయ్యేనా..ఓ.. ॥పావురానికి॥

చ : తాళంటే తాడనే తలచాను నాడు అది ఏదో తెలిసేను నేడు
ఆ తాళి పెళ్ళికే ఋజువన్న నిజము తరువాత తెలిసేమి ఫలము
ఏమైన ఏదైన జరిగింది ఘోరం – నామీద నాకేలే కోపం
నా తొలి వేగములా ఇవి తీరని వేదనలా
నా మది లోపములా ఇవి ఆ నది శోకములా
ఇక ఈ బాధేపోదా... ॥పావురానికి॥

# రాజేశ్వరీ కళ్యాణం

| సంగీతం | ఉత్తమ గేయ రచయిత నంది పురస్కారం | గానం |
|---|---|---|
| **కీరవాణి** | **1993** | **బాలు, చిత్ర** |

ప. ఓడను జరిపే ముచ్చట కనరే వనితలారా నేడు ॥2॥
ఆడువారు యమున కాడ... ఆ...
ఆడువారు యమున కాడ కృష్ణుని కూడి
ఆడుచు పాడుచు అందరు చూడగా
ఓడను జరిపే ముచ్చట కనరే...

చ. వలపు తడీ తిరణాలే పొంగిన ఏటికి అందం
కెరటాలకు వయ్యారం కదిలే తీరం
తిలకమిడి కిరణాలే పొద్దుటి తూరుపుకందం
చినదానికి సింగారం సిగ మందారం
పదాల మీదే పడవ పెదాలు కోరే గొడవ
ఎదల్లో మోగే దరువే కదంగా నావే నడవ
ఇలా నీలాటి రేవులో ॥ఓడను॥

చ. చిలిపి తడీ వెన్నెలలే గౌతమి కౌగిలికందం
తొలి చూలుకు శ్రీకారం నడకే భారం
ఉలికే పడే ఊయలలే కన్నుల పాపలకందం
నెలవంకల సీమంతం ఒడిలో దీపం
తరాలు మారే జతలే స్వరాలు పాడే కథలో
సగాలై పోయే మనువే సృజించే మూడో తనువే
త్యాగయ్య రామలాలిలో ॥ఓడను॥

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Veturism**

* * *